ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 22-02-2026 సమయం 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన గ్లోబల్ ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ భారత్ విజయాలను, పౌరుల సాఫల్యాలను చవి చూసిందని మన్ కీ బాత్ లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు.

2. డిజిటల్ అరెస్ట్ , కేవైసీ మోసాల పట్ల దేశ ప్రజలు అప్రమత్తతతో వ్యవహరించాలని ప్రధాన మంత్రి మోదీ సూచించారు.

3. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ రోజు మధ్యాహ్నం మూలుగు జిల్లాలోని దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్టును సందర్శించి పనుల పురోగతిని పరిశీలించనున్నారు.

4. కామారెడ్డి ఘటనపై కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పందిస్తూ.. రాష్ట్రంలో ఎమర్జెన్సీ రోజులు ప్రారంభమైనట్లుగా పరిస్థితులు నెలకొంటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.

## PM MANN KI BAAT

దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన గ్లోబల్ ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ దేశ విజయాలను , పౌరుల సాఫల్యాలను చవి చూసిందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. ఈ రోజు ఆకాశవాణిలో ప్రసారమైన మన్ కీ బాత్ ప్రసంగంలో ప్రధానమంతి ఈ విషయాన్ని ప్రస్తావించారు. కృత్రిమ మేధా శక్తిని భవిష్యత్తులో ప్రపంచం ఎలా ఉపయోగించుకుంటుందో చెప్పడానికి ఈ సమ్మేళనాన్ని ఒక కీలక మైలురాయిగా చెప్పవచ్చునని అన్నారు.

**బైట్... ప్రధాన మంత్రి – గ్లోబల్ ఏ ఐ సమ్మిట్**

క్రీడలు అందరినీ ఏకం చేస్తాయని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. టి- 20 ప్రపంచ కప్ మ్యాచ్‌లు అందరి దృష్టిని ఆకర్శించడాన్ని మన్ కీ బాత్ లో ప్రధాన మంత్రి ప్రస్థావించారు. క్రీడలను చూస్తున్నంత సేపు అందరి కళ్లు ఆటగాడి వైపు ఆకర్షితమై ఉంటాయని అన్నారు. కెనడా జట్టులో అత్యధిక సంఖ్యలో భారత సంతతికి చెందిన ఆటగాళ్ళు ఉన్నారు.

**బైట్ – పీఎం – క్రీడలు**

అవయవ దానం ద్వారా ఇతరులకు రెండవ జీవితాన్ని ఇచ్చిన కేరళకు చెందిన ఆలిన్ లాంటి చాలా మంది ఉన్నారని మన్ కీ బాత్ లో ప్రధానమంత్రి గుర్తు చేశారు. ఢిల్లీకి చెందిన లక్ష్మీ దేవి గుండె మార్పిడి తర్వాత కేదార్‌నాథ్‌కు 14 కిలో మీటర్లు ట్రెక్కింగ్ చేసి ప్రయాణించారు. పశ్చిమ బెంగాల్‌కు చెందిన గౌరంగ్ బెనర్జీ ఊపిరితిత్తుల మార్పిడి తర్వాత సముద్ర మట్టానికి 14 వేల అడుగుల ఎత్తులో ఉన్న నాథులాకు రెండుసార్లు వెళ్ళారు.

**బైట్... పిఎం – అవయవ మార్పిడి**

స్వాతంత్ర్య అమృత మహోత్సవం సందర్భంగా ఎర్రకోట నుండి ఐదు ప్రాణశక్తుల గురించి మాట్లాడినట్లు ప్రధానమంత్రి గుర్తు చేశారు. మన రాష్ట్రపతి భవన్ కూడా ఈ దిశలో ఒక ముఖ్యమైన అడుగు వేసిందన్నారు. రేపు రాష్ట్రపతి భవన్‌లో 'రాజాజీ ఉత్సవ్' జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా రాజ గోపాలాచారి పై ఏర్పాటు చేయనున్న ప్రదర్శన మార్చి 1వ తేదీ వరకు జరుగుతుందన్నారు.

**బైట్.. పిఎం – రాజాజీ ప్రదర్శన**

ప్రధానమంత్రి మన్ కి బాత్ కార్యక్రమంలో డిజిటల్ అరెస్ట్ గురించి మరోసారి ప్రస్తావించారు. డిజిటల్ అరెస్ట్ , డిజిటల్ మోసాలపై సమాజంలో ఇప్పటికే చాలా అవగాహన వచ్చిందన్నారు. అయితే ఇటువంటి సంఘటనలు ఇప్పటికీ మన చుట్టూ జరుగుతున్నాయన్నారు. ఇవి క్షమించరానివని , డిజిటల్ అరెస్టుకు, ఆర్థిక మోసానికి అమాయకులు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి మోసాల పట్ల అప్రమత్తంగా, అవగాహనతో ఉండటం చాలా ముఖ్యమన్నారు.

**బైట్..పిఎం – డిజిటల్ అరెస్టు**

కేవైసీ - నో యువర్ కస్టమర్ - పట్ల అప్రమత్తత అత్యంత ముఖ్యమైన అంశమని ప్రధానమంత్రి తెలిపారు. ఈ ప్రక్రియ పట్ల అందరికీ తెలిసినప్పటికీ అప్రమత్తంగా ఉండాలన్నారు. మోసగాళ్ల బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాన్నారు. బ్యాంక్ ఖాతా సురక్షితంగా ఉండేలా బ్యాంకులు ఎప్పటికప్పుడు తిరిగి - కేవైసీ నిర్వహిస్తాయన్నారు.

**బైట్... పిఎం – కే వై సీ**

మన రైతులు కేవలం అన్నదాతలు మాత్రమే కాదని , వారు భూమికి నిజమైన సంరక్షకులని ప్రధానమంత్రి అన్నారు. మట్టిని బంగారంగా ఎలా మార్చాలో మన రైతుల నుండే నేర్చుకోవాలన్నారు. నేడు మన రైతులు సంప్రదాయాన్ని , సాంకేతికతను మిళితం చేస్తున్నారన్నారు.

**బైట్... పిఎం. కేరళ**

దేశ ప్రజలందరికీ రంజాన్ మాసం శుభాకాంక్షలు తెలియచేశారు. కొన్ని రోజుల్లో హోలీ కూడా వస్తోందని , దీని అర్థం రంగులు , గులాల్, నవ్వులతో నిండిన సమయం రాబోతోందన్నారు.

**బైట్.. రంజాన్**

**మన్ కీ బాత్ స్పందన**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని విన్న పలువురు ఆకాశవాణికి తమ స్పందనలను తెలియజేశారు.

**BYTES**

**ANNOUNCEMENT**

ప్రధానమంత్రి మన్ కీ బాత్ ప్రసంగానికి తెలుగు అనువాదం ఈ రాత్రి 8 గంటలకు పునఃప్రసారమవుతుంది.

## సీఎం – దేవాదుల

ఉమ్మడి వరంగల్ జిల్లాతో పాటు కరీంనగర్ , సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో ఆరున్న లక్షల ఎకరాలకు సాగు నీరందించే దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్టు పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి , సమీక్షించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

ఈరోజు ములుగు జిల్లాకు వెళ్తున్నారు. దేవాదుల ఇంటెక్‌వెల్ తో పాటు గోదావరిలో నీటి ప్రవాహాన్ని పరిశీలించి , ఇంజినీర్లతో పనుల పురోగతిపై సమీక్షించనున్నారు. దేవాదుల ఎత్తిపోతలను ఈ ఏడాది పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

**(డెస్క్)**

**బండి సంజయ్... కామారెడ్డి ఘటన...**

బాన్సువాడలో 70 మందిని అక్రమంగా అరెస్ట్ చేశారని కేంద్ర మంత్రి బండి సంజయ్ తెలిపారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న వారిని అరెస్టు చేయడమేమిటని ప్రశ్నించారు. అక్కడికి వెళ్లేందుకు యత్నించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిని అరెస్ట్ చేయడం అన్యాయమన్నారు. ఎంఐఎంను కాపాడటానికి కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని ఆరోపించారు.

**( పి ఎస్ )**